క్లుప్తంగా

ఇంటింటికి తిరిగి జ్వర సర్వే నిర్వహించాలి



డిచ్‌పల్లి: వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇందల్వాయి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ క్రిస్టినా సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 ఆరోగ్య ఉపకేంద్రాల ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌ఎంల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దోమలను అరికట్టేందుకు నీటి నిల్వలు లేకుండా ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవపాల, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ధర్పల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండలంలోని గోవింద్‌పల్లి, గుడి తండా, సీతాయిపేట్ గ్రామాల్లో నర్సరీలు, కంపోస్టు షెడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని పేర్కొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నిజామాబాద్‌నాగారం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్ అన్నారు. గురువారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 56 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లనే కొనసాగించడం అన్యాయమన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో అందించే రుణాలను త్వరగా అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యాడ శంకర్, విజయ్, బసవ సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి పండుగ



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో మహాలక్ష్మి అమ్మవారి పండుగలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఊరేగింపు చేపట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కిరణ్‌రావు, సతీశ్‌రావు, గంగారాం, శ్రీధర్‌రావు, నరేశ్, పోశెట్టి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వసతి గృహ ఎన్నికలు నిర్వహించాలి

నిజామాబాద్‌నాగారం: పద్మశాలి విద్యార్థి వసతి గృహం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఎన్నికల పోరాట కమిటీ ప్రతినిధులు భీమర్తి రవి, బొట్టు వెంకటేశ్, కొండి రమేశ్, సిలివేరి గణేశ్, కోట నాగేశ్ వసతి గృహ అధ్యక్షుడు రచ్చ మురళికి గురువారం వినతిపత్రం అందజేశారు. గత ఎన్నిమిదేళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదని ఎన్నికలు చేపట్టాలని కోరారు. నాయకులు గొంట్యాల రమేశ్, పెంటి బాలరాజ్, కారంపురి వెంకటి, సురకుట్ల విజయ్, అంకం రాజేందర్, కోడూరు నాగరాజు, ఎర్రగుంట లక్ష్మణ్, సిరిగాధ మనోహర్, తలకొక్కుల సతీశ్, బోగ మురళి, బొడ్డు గంగా ప్రసాద్, గాలిపెల్లి రవీందర్ పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు



సిరికొండ: మండలంలోని యూరియా కొరత లేదని, యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసా య శాఖ అధికారి నర్సయ్య తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ వద్ద గురువారం యూరియా పంపిణీని ఏవో పర్యవేక్షించారు. ఇప్పటి వరకు మండలానికి 1200 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో మూడు సొసైటీల ద్వారా, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియాను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

తీరనున్న సాగునీటి కష్టాలు

- కప్పలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణం పూర్తి
- భూగర్భ జలాలు వృద్ధి చెందే అవకాశం



గడ్కోల్ వద్ద కప్పలవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి సాగునీటి కష్టాలు తీరుతాయా అని అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. గ్రామ శివారులో కప్పలవాగుపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వాగు ప్రవాహానికంటే ముందే చెక్‌డ్యాం నిర్మాణం పూర్తి కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం నిర్మాణానికి నీటి పారుదల శాఖ ద్వారా రూ.2.46 కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెక్ డ్యాం నిర్మాణ పనులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఏప్రిల్ 4న శంకుస్థాపన చేశారు. గడ్కోల్‌లో సాగు నీటి ఆధారం కోసం ఒక్క చెరువు కూడా లేదు. కేవలం బోరు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. గ్రామ సమీపంలోని కప్పలవాగు ప్రవహిస్తేనే బోరు బావుల్లో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయి. బోరుబావులకు కప్పలవాగు కల్పతరువుగా నిలుస్తోంది. కప్పలవాగు ప్రవహిస్తేనే బోరుబావుల నుంచి నీటి సౌకర్యం లభిస్తుంది. వానకాలంలో వాగులో విపరీతమైన వరద వస్తున్నప్పటికీ చెక్ డ్యాంలు లేక నీరు వృథాగా వెళ్తోంది. దీనికి తోడు వాగులో నీటి ప్రవాహం తొందరగా నిలిచిపోతుండటంతో యాసంగి సీజన్‌లో సాగు నీటికి ఇబ్బందులు నెలకొంటున్నాయి. పంటలను కాపాడుకోడానికి అన్నదాతలు రూ. లక్షలు ఖర్చు చేసి కొత్త బోరుబావులను తవ్విస్తున్నారు. కొన్ని చోట్ల వెయ్యి ఫీట్ల వరకు బోరు వేసినా చుక్క నీరు రాని దుస్థితి నెలకొంది. చెక్ డ్యాం నిర్మాణంతో భూగర్భ జలాలు వృద్ధి చెందితే బాగుండునని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కప్పలవాగు పాకాల, తూంపల్లి అడవుల్లో పుట్టి కొండాపూర్, గడ్కోల్, తాళ్లరామడుగు, కొండూర్, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, పోత్నూర్ గ్రామాల శివార్ల మీదుగా ప్రవహిస్తుంటుంది. వాగుపై గడ్కోల్, కొండూర్, చిన్నవాల్గోట్‌ల వద్ద మాత్రమే చెక్‌డ్యాంలను నిర్మించారు. మిగతా గ్రామాల శివార్లలో చెక్‌డ్యాంలు లేక నీటి వృథా తప్పడం లేదు. మండలంలో ప్రాజెక్టులు కాని, కాలువలు కాని లేకపోవడంతో నీటి కష్టాలు నెలకొంటున్నాయి. మండలంలో వివిధ గ్రామాల్లో సాగు నీటి వనరుగా ఉన్న కప్పల వాగుపై మరిన్ని చెక్‌డ్యాంలు నిర్మించేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యేకు రైతులు విన్నవిస్తున్నారు.

చెక్‌డ్యాంతో ప్రయోజనం



కప్పలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ప్రయోజనం చేకూరనుంది. భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని ఆశిస్తున్నాం. యాసంగి సీజన్‌లో బోర్లు ఎత్తిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవతో చెక్‌డ్యాం నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యాయి.

– భాస్కర్‌రెడ్డి, రైతు, గడ్కోల్

రూ. లక్షల్లో ఖర్చు చేస్తున్నాం



మా గ్రామంలో చెరువులు లేక సాగు నీటికి చాలా ఇబ్బంది నెలకొంది. బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం. వాగు పారితేనే బోర్ల నుంచి నీళ్లు వస్తాయి. బోరుబావుల కోసం రూ. లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. చెక్‌డ్యాంతో నీటి లభ్యత పెరిగితే మా ఇబ్బందులు తొలగుతాయి.

– నర్సారెడ్డి, రైతు, గడ్కోల్

చారిత్రక నిర్మాణాలను కాపాడాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

సుభాష్‌నగర్: ఇందూరులోని అత్యంత పురాతన చారిత్రక నిర్మాణాలను ప్రస్తుత దుస్థితి నుంచి కాపాడి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఇతిహాస సంకలన సమితి జిల్లా అధ్యక్షుడు కలువకోట నరేశ్‌కుమార్ కోరారు. ఈమేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. నరేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇందూరు జిల్లా విశేష చారిత్రక నేపథ్యం కలిగి ఉందని, రెండు వేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన నగరంలోని ఖిల్లా రామాలయం అత్యంత ప్రతిష్టాకతమైనదని తెలిపారు. జూలై 21న దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉందన్నారు. అధికారులు స్పందించి ఖిల్లా రామాలయం, అనుబంధంగా ఉన్న చారిత్రక నిర్మాణాల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు కమిటీని వేస్తే ఇతిహాస సంకలన సమితి పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. కమిటీలో ఇతిహాస సంకలన సమితి సభ్యులకు కూడా అవకాశం కల్పిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని వారు కోరారు. కార్యక్రమంలో సమితి కార్య అధ్యక్షుడు మోహన్ దాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలి బెల్లాల్, కార్యదర్శులు కందకుర్తి ఆనంద్, డాక్టర్ మర్రిపల్లి భూపతి తదితరులు పాల్గొన్నారు.

కోటగల్లి పాఠశాల పరిశీలన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలను ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ గురువారం పరిశీలించారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు గణిత, ఇంగ్లిష్, ఈవీఎస్ సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో బ్లాక్ బోర్డ్ పై గణిత సమస్యలు ఇచ్చి అవి సాధించే విధంగా వారితోనే చేయించారు. ఇంగ్లిష్ పాఠాలను చదివించారు. చదువులో విద్యార్థులు బాగున్నారని ప్రశంసించారు. పాఠశాలలో ఉన్న టాయిలెట్స్, కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్ ట్రెయినీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లేశ్, డీఎస్‌వో గంగాకిషన్, సిబ్బంది ఉన్నారు.

మత్తుపదార్థాల నివారణకు కృషి చేయాలి



ఖలీల్‌వాడి: మత్తుపదార్థాల నివారణకు ప్రజలు కృషి చేయాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అన్నారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణపై రూపొందించిన బ్యానర్, స్టిక్కర్లను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్కర విజయానంద్, అబ్బాయి లింబాద్రి, పి రాఘవేందర్, జమాల్పూర్ రాజశేఖర్, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన ఇందూరువాసులు



నిజామాబాద్ సిటీ: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను నిజామాబాద్ నగరవాసులు బీఎల్‌టీయూ నాయకురాలు సబ్బని లత ఆధ్వర్యంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని పీసీసీ చీఫ్ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నగరానికి చెందిన పులే, అంబేడ్కర్‌నగర్‌లో సుమారు 80 కుటుంబాలకు సొంత ఇళ్లు లేవని వారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీవాసులు మేకల స్వామి, చంద్రాగౌడ్, కిషోర్, ఆశాబాయి, స్వాతి ఉన్నారు.

దరఖాస్తులను సమర్పించాలి

నిజామాబాద్‌అర్బన్: కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డులో పేర్ల నమోదుకు సంబంధించిన దరఖాస్తులను మీసేవా కేంద్రాల్లో సమర్పించాలని నార్త్ మండల తహసీల్దార్ విజయకుమార్ గురువారం పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులకు రేషన్‌కార్డులు అందిస్తుందని ప్రజలు మధ్యవర్తుల మాటలు నమ్మకుండా మొదటగా మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

6న తొలి ఏకాదశి పూజలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని హమాల్‌వాడి సంతోషిమాత సాయిబాబా మందిరంలో ఈనెల 6న తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరాంరవీందర్ గురువారం తెలిపారు. సామూహిక పారాయణాలు, భజనలు ఆలపిస్తామన్నారు. 10న గురుపౌర్ణమి వేడుకలు ఉంటాయన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని బీఎల్‌వోలకు గురువారం నేషనల్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నార్త్ మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల నమోదు, తొలగింపు విధివిధానాలను వివరించారు. కొత్త దరఖాస్తు చేసుకునే వారి విచారణ, వార్డుల వారీగా ఓటర్ల వివరాలు తదితర వివరాలను తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం సౌత్ మండల తహసీల్దార్ బాలాజీ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సిరికొండ: అఖిల భారత ఐక్య రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా మల్కి లింబాద్రి, ప్రధాన కార్యదర్శిగా రిక్క దామోదర్, ఉపాధ్యక్షులుగా పెద్దన్న, భూమాగౌడ్, బాలకిషన్, సహాయ కార్యదర్శులుగా మోహన్, గంగమల్లు, ఆశిష్, సాయిలు, కోశాధికారిగా కిరణ్ ఎన్నికయ్యారు. నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జాగృతి కన్వీనర్



సిరికొండ: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను జాగృతి నిజామాబాద్ రూరల్ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ కలిశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో కవితను కలిశారు. సాయిచరణ్‌ను ఎమ్మెల్సీ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న నూర్జహాన్



సిరికొండలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్నారని అన్నారు. సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గంగాధర్, నరేశ్, మహేశ్, జాదవ్ మురళి, ప్రభాకర్, నవీన్ కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు గ్రామపంచాయతీ వర్కర్స్ మద్దతు

నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న చేపట్టే సమ్మెకు ఐఎఫ్‌టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు దాసు తెలిపారు. జిల్లాకేంద్రంలోని ద్వారకానగర్‌లో ఉన్న కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నాయకులు శామ్సన్, జేపీ గంగాధర్, అబ్దుల్, పొప్పరి గంగాధర్, పల్నాటి సాయన్న, మోహన్, దాల్మల్కి పోశెట్టి, వెంకవ్వ, గంగామణి, లక్ష్మణ్, మచ్చర్ల చిన్నగంగాధర్, పద్మ, సుధాకర్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, ప్రకాశ్, రాజేశ్వర్, అనీస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న సీనియర్ సిటిజన్ పెన్షనర్స్ భవనంలో దాశరథికృష్ణమాచార్య జయంతి నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోనేరు సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సిరిపాలింగం, ప్రజాకళా మండలిసహాయ కార్యదర్శిగా అష్ట గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోయడ నరసింహులు, కోశాధికారిగా ఆంజనేయులు, సలహాదారులుగా ఆదె ప్రవీణ్ కుమార్, సమన్వయకర్తలుగా శేఖర్, నాగరాజు, కార్యవర్గ, ఆహ్వాన కమిటీ సభ్యులుగా రాంభూపాల్, కేశవ వేణు, సాయిలు, పీఎల్ నరసింహం, నక్క రాకేశ్, రఘు, రాఘవేందర్, డాక్టర్ రాములు రాథోడ్, కొమ్ము రాజమల్లు, విజయ, మాల శంకర్ గౌడ్, ఏబీఎస్ నరసింహారావు, నాగేశ్వరరావు, బండారి లక్ష్మి, శ్రీలత, పి శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, యాదగిరి, గోవర్ధన్ చారి, నర్సారెడ్డి, చరణ్ ఎన్నికయ్యారు.

నేటి చిత్రం

రోడ్డుపైనే మురుగు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కవిత కాంప్లెక్స్ ముందు భాగంలో డ్రెయినేజీ ఉప్పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది. పాదచారులకు ఇబ్బందిగా మారుతోంది. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– రమేశ్, దుకాణదారుడు, కవిత కాంప్లెక్స్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

ప్రతి ఇంటా ఆరు మొక్కలు నాటించాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యోహన్

డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు వన మహోత్సవంలో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు అందించి వాటిని నాటి సంరక్షించేలా జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి పి యోహన్ ఆదేశించారు. గురువారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బుక్య లింగం నాయక్ ఆధ్వర్యంలో జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఇళ్లు లేని అర్హులైన పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకునేలా చొరవ చూపాలన్నారు. వానాకాలం సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో మంజుల, ఈసీ సుధాకర్ రెడ్డి, జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టూ వీలర్ మెకానిక్స్ డే



నూతనంగా రూపొందించిన జెండాను ఆవిష్కరిస్తున్న మెకానిక్‌లు

డిచ్‌పల్లి: ప్రపంచ మెకానిక్స్ డే లో భాగంగా గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ప్రపంచ టూ వీలర్ మెకానిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన మెకానిక్ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేపట్టారు. మెకానిక్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర టూ వీలర్ మెకానిక్స్ అండ్ వర్కర్స్ సొసైటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో టూ వీలర్ మెకానిక్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. శనివారం మండల టూ వీలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు. కార్యక్రమంలో మెకానిక్ ప్రతినిధులు భాస్కర్, కుండెన్ శ్రీనివాస్, ఈశ్వర్, గోవర్ధన్, దాస్, అజీజ్, కల్యాణ్, సుమన్, విఠల్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకుందాం



మాట్లాడుతున్న బాబురామ్‌నాయక్

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో బంజారులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కారించుకుంటూ, హక్కులు సాధించుకుందామని ఆలిండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రునాయక్, జిల్లా అధ్యక్షుడు బాబురామ్‌నాయక్ అన్నారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గిరిజన సమస్యలపై త్వరలో ఒక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. సమావేశంలో కొర్ర గంగాధర్ నాయక్, సురేశ్‌నాయక్, రాథోడ్ విఠల్, శంకర్‌నాయక్, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో)	1,11,500
22 క్యారెట్స్	90,835		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీన్సుకాయ	100	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	80	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	50	80
పుదీనా	60	90	గోరుచిక్కుడు	30	60
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 తమ్ముడు -1.40, 7.20, 10.20
- 3 బీహెచ్‌కే -4.35
- స్క్రీన్-2 జురాసిక్ వరల్డ్(తెలుగు-3డీ)- 11.00, 4.40, 10.30
- కుబేరా -1.30, 7.20 -మార్గన్ -5.25, 10.50
- స్క్రీన్-3 3 బీహెచ్‌కే -11.00, 7.20
- కన్నప్ప -1.40, 10.30 -సోలో బాయ్ -4.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 మెట్రో ఇన్ డైనో(హిందీ)-10.10
- సోలోబాయ్, తమ్ముడు -4.25, 7.35,
- స్క్రీన్-2 పోలైమ్ -10.05
- జురాసిక్ వరల్డ్ -7.50, 10.40
- స్క్రీన్-3 జురాసిక్ వరల్డ్(తెలుగు)-10.10, 1.00
- కన్నప్ప(తెలుగు)-3.50,10.45
- ఎఫ్-1 ది మూవీ(ఇంగ్లీష్)-7.30
- స్క్రీన్ -4 ఎఫ్-1 ది మూవీ(ఇంగ్లీష్)-10.20
- 3 బీహెచ్‌కే(తెలుగు)-1.35, 7.55
- తేరీబాతోమేఐసాఉల్ఝాజియా / తేరీజమీన్‌పర్(హిందీ)-4.30
- మెట్రో ఇన్ డైనో(హిందీ)-10.50

విజయ్ కుబేర — దేవి కన్నప్ప — నటరాజ్ జురాసిక్ వరల్డ్(హిందీ) — లలితామహల్ తమ్ముడు

తీరనున్న సాగునీటి కష్టాలు

- కప్పలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణం పూర్తి
- భూగర్భ జలాలు వృద్ధి చెందే అవకాశం


గడ్కోల్ వద్ద కప్పలవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి సాగునీటి కష్టాలు తీరుతాయా అని అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. గ్రామ శివారులో కప్పలవాగుపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వాగు ప్రవాహానికంటే ముందే చెక్‌డ్యాం నిర్మాణం పూర్తి కావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం నిర్మాణానికి నీటి పారుదల శాఖ ద్వారా రూ.2.46 కోట్ల నిధులు మంజూరయ్యాయి. చెక్ డ్యాం నిర్మాణ పనులకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఏప్రిల్ 4న శంకుస్థాపన చేశారు. గడ్కోల్‌లో సాగు నీటి ఆధారం కోసం ఒక్క చెరువు కూడా లేదు. కేవలం బోరు బావులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు. గ్రామ సమీపంలోని కప్పలవాగు ప్రవహిస్తేనే బోరు బావుల్లో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయి. బోరుబావులకు కప్పలవాగు కల్పతరువుగా నిలుస్తోంది. కప్పలవాగు ప్రవహిస్తేనే బోరుబావుల నుంచి నీటి సౌకర్యం లభిస్తుంది. వానకాలంలో వాగులో విపరీతమైన వరద వస్తున్నప్పటికీ చెక్ డ్యాంలు లేక నీరు వృథాగా వెళ్తోంది. దీనికి తోడు వాగులో నీటి ప్రవాహం తొందరగా నిలిచిపోతుండటంతో యాసంగి సీజన్‌లో సాగు నీటికి ఇబ్బందులు నెలకొంటున్నాయి. పంటలను కాపాడుకోడానికి అన్నదాతలు రూ. లక్షలు ఖర్చు చేసి కొత్త బోరుబావులను తవ్విస్తున్నారు. కొన్ని చోట్ల వెయ్యి ఫీట్ల వరకు బోరు వేసినా చుక్క నీరు రాని దుస్థితి నెలకొంది. చెక్ డ్యాం నిర్మాణంతో భూగర్భ జలాలు వృద్ధి చెందితే బాగుండునని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు. కప్పలవాగు పాకాల, తూంపల్లి అడవుల్లో పుట్టి కొండాపూర్, గడ్కోల్, తాళ్లరామడుగు, కొండూర్, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, పోతున్నూర్ గ్రామాల శివార్ల మీదుగా ప్రవహిస్తుంటుంది. వాగుపై గడ్కోల్, కొండూర్, చిన్నవాల్గోట్‌ల వద్ద మాత్రమే చెక్‌డ్యాంలను నిర్మించారు. మిగతా గ్రామాల శివార్లలో చెక్‌డ్యాంలు లేక నీటి వృథా తప్పడం లేదు. మండలంలో ప్రాజెక్టులు కాని, కాలువలు కాని లేకపోవడంతో నీటి కష్టాలు నెలకొంటున్నాయి. మండలంలో వివిధ గ్రామాల్లో సాగు నీటి వనరుగా ఉన్న కప్పల వాగుపై మరిన్ని చెక్‌డ్యాంలు నిర్మించేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యేకు రైతులు విన్నవిస్తున్నారు.

చెక్‌డ్యాంతో ప్రయోజనం



కప్పలవాగుపై చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ప్రయోజనం చేకూరనుంది. భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని ఆశిస్తున్నాం. యాసంగి సీజన్‌లో బోర్లు ఎత్తిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవతో చెక్‌డ్యాం నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యాయి.

– భాస్కర్‌రెడ్డి, రైతు, గడ్కోల్

రూ. లక్షల్లో ఖర్చు చేస్తున్నాం



మా గ్రామంలో చెరువులు లేక సాగు నీటికి చాలా ఇబ్బంది నెలకొంది. బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం. వాగు పారితేనే బోర్ల నుంచి నీళ్లు వస్తాయి. బోరుబావుల కోసం రూ. లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది. చెక్‌డ్యాంతో నీటి లభ్యత పెరిగితే మా ఇబ్బందులు తొలగుతాయి.

– నర్సారెడ్డి, రైతు, గడ్కోల్

చారిత్రక నిర్మాణాలను కాపాడాలి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

సుభాష్‌నగర్: ఇందూరులోని అత్యంత పురాతన చారిత్రక నిర్మాణాలను ప్రస్తుత దుస్థితి నుంచి కాపాడి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఇతిహాస సంకలన సమితి జిల్లా అధ్యక్షుడు కలువ కోట నరేశ్‌కుమార్ కోరారు. ఈమేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. నరేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇందూరు జిల్లా విశేష చారిత్రక నేపథ్యం కలిగి ఉందని, రెండు వేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన నగరంలోని ఖిల్లా రామాలయం అత్యంత ప్రతిష్ఠాకతమైనదని తెలిపారు. జూలై 21న దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉందన్నారు. అధికారులు స్పందించి ఖిల్లా రామాలయం, అనుబంధంగా ఉన్న చారిత్రక నిర్మాణాల పునరుద్ధరణ, అభివృద్ధి కార్యక్రమాలకు కమిటీని వేస్తే ఇతిహాస సంకలన సమితి పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. కమిటీలో ఇతిహాస సంకలన సమితి సభ్యులకు కూడా అవకాశం కల్పిస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని వారు కోరారు. కార్యక్రమంలో సమితి కార్య అధ్యక్షుడు మోహన్ దాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలి బెల్లాల్, కార్యదర్శులు కందకుర్తి ఆనంద్, డాక్టర్ మర్రిపల్లి భూపతి తదితరులు పాల్గొన్నారు.

కోటగల్లి పాఠశాల పరిశీలన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలను ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ గురువారం పరిశీలించారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు గణిత, ఇంగ్లిష్, ఈవీఎస్ సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో బ్లాక్ బోర్డ్ పై గణిత సమస్యలు ఇచ్చి అవి సాధించే విధంగా వారితోనే చేయించారు. ఇంగ్లిష్ పాఠాలను చదివించారు. చదువులో విద్యార్థులు బాగున్నారని ప్రశంసించారు. పాఠశాలలో ఉన్న టాయిలెట్స్, కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను హెచ్‌ఎం రామచందర్ గైక్వాడ్ ట్రెయినీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లేశ్, డీఎస్‌వో గంగాకిషన్, సిబ్బంది ఉన్నారు.

మత్తుపదార్థాల నివారణకు కృషి చేయాలి



ఖలీల్‌వాడి: మత్తుపదార్థాల నివారణకు ప్రజలు కృషి చేయాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అన్నారు. నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణపై రూపొందించిన బ్యానర్, స్టిక్కర్లను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్కర విజయానంద్, అబ్బాయి లింబాద్రి, పి రాఘవేందర్, జమాల్పూర్ రాజశేఖర్, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన ఇందూరువాసులు



నిజామాబాద్ సిటీ: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌ను నిజామాబాద్ నగరవాసులు బీఎల్‌టీయూ నాయకురాలు సబ్బని లత ఆధ్వర్యంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని పీసీసీ చీఫ్ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నగరానికి చెందిన పులే, అంబేడ్కర్‌నగర్‌లో సుమారు 80 కుటుంబాలకు సొంత ఇళ్లు లేవని వారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీవాసులు మేకల స్వామి, చంద్రాగౌడ్, కిషోర్, ఆశాబాయి, స్వాతి ఉన్నారు.

దరఖాస్తులను సమర్పించాలి

నిజామాబాద్‌అర్బన్: కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డులో పేర్ల నమోదుకు సంబంధించిన దరఖాస్తులను మీసేవా కేంద్రాల్లో సమర్పించాలని నార్త్ మండల తహసీల్దార్ విజయకుమార్ గురువారం పేర్కొన్నారు. ప్రభుత్వం అర్హులకు రేషన్‌కార్డులు అందిస్తుందని ప్రజలు మధ్యవర్తుల మాటలు నమ్మకుండా మొదటగా మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని ఎంఆర్‌వో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

6న తొలి ఏకాదశి పూజలు

నిజామాబాద్ రూరల్: నగరంలోని హమాల్‌వాడి సంతోషిమాత సాయిబాబా మందిరంలో ఈనెల 6న తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరాంరవీందర్ గురువారం తెలిపారు. సామూహిక పారాయణాలు, భజనలు ఆలపిస్తామన్నారు. 10న గురుపౌర్ణమి వేడుకలు ఉంటాయన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సిరికొండ: అఖిల భారత ఐక్య రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా మల్కి లింబాద్రి, ప్రధాన కార్యదర్శిగా రిక్క దామోదర్, ఉపాధ్యక్షులుగా పెద్దన్న, భూమాగౌడ్, బాలకిషన్, సహాయ కార్యదర్శులుగా మోహన్, గంగమల్లు, ఆశిష్, సాయిలు, కోశాధికారిగా కిరణ్ ఎన్నికయ్యారు. నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన జాగృతి కన్వీనర్



సిరికొండ: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను జాగృతి నిజామాబాద్ రూరల్ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ కలిశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో కవితను కలిశారు. సాయిచరణ్‌ను ఎమ్మెల్సీ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

బీఎల్‌వోలకు శిక్షణ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని బీఎల్‌వోలకు గురువారం నేషనల్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నార్త్ మండల తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఓటర్ల నమోదు, తొలగింపు విధివిధానాలను వివరించారు. కొత్త దరఖాస్తు చేసుకునే వారి విచారణ, వార్డుల వారీగా ఓటర్ల వివరాలు తదితర వివరాలను తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం సౌత్ మండల తహసీల్దార్ బాలాజీ, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం


జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న నూర్జహాన్


సిరికొండలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలో ఉన్న సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్నారని అన్నారు. సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గంగాధర్, నరేశ్, మహేశ్, జాదవ్ మురళి, ప్రభాకర్, నవీన్ కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


సమ్మెకు గ్రామపంచాయతీ వర్కర్స్ మద్దతు

నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న చేపట్టే సమ్మెకు ఐఎఫ్‌టీయూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు దాసు తెలిపారు. జిల్లాకేంద్రంలోని ద్వారకానగర్‌లో ఉన్న కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు శామ్సన్, జేపీ గంగాధర్, అబ్దుల్, పాప్పరి గంగాధర్, పల్నాటి సాయన్న, మోహన్, దాల్మల్కి పోశెట్టి, వెంకవ్వ, గంగామణి, లక్ష్మణ్, మచ్చర్ల చిన్నగంగాధర్, పద్మ, సుధాకర్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో ఈ నెల 9న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న, నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ, ప్రకాశ్, రాజేశ్వర్, అనీస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న సీనియర్ సిటిజన్ పెన్షనర్స్ భవనంలో దాశరథికృష్ణమాచార్య జయంతి నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోనేరు సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సిరిపాలింగం, ప్రజాకళా మండలిసహాయ కార్యదర్శిగా అష్ట గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోయడ నరసింహులు, కోశాధికారిగా ఆంజనేయులు, సలహాదారులుగా ఆదె ప్రవీణ్ కుమార్, సమన్వయకర్తలుగా శేఖర్, నాగరాజు, కార్యవర్గ, ఆహ్వాన కమిటీ సభ్యులుగా రాంభూపాల్, కేశవ వేణు, సాయిలు, పీఎల్ నరసింహం, నక్క రాకేశ్, రఘు, రాఘవేందర్, డాక్టర్ రాములు రాథోడ్, కొమ్ము రాజమల్లు, విజయ, మాల శంకర్ గౌడ్, ఏబీఎస్ నరసింహారావు, నాగేశ్వరరావు, బండారి లక్ష్మి, శ్రీలత, పి శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, యాదగిరి, గోవర్ధన్ చారి, నర్సారెడ్డి, చరణ్ ఎన్నికయ్యారు.

క్లుప్తంగా

ఇంటింటికి తిరిగి జ్వర సర్వే నిర్వహించాలి



డిచ్‌పల్లి: వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇందల్వాయి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ క్రిస్టినా సూచించారు. ప్రతి ఆశా కార్యకర్త ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 ఆరోగ్య ఉపకేంద్రాల ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దోమలను అరికట్టేందుకు నీటి నిల్వలు లేకుండా ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవపాల, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి

ధర్పల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండలంలోని గోవింద్‌పల్లి, గుడి తండా, సీతాయిపేట్ గ్రామాల్లో నర్సరీలు, కంపోస్టు షెడ్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని పేర్కొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



నిజామాబాద్‌నాగారం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బగ్గలి అజయ్ అన్నారు. గురువారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 56 శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లనే కొనసాగించడం అన్యాయమన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో అందించే రుణాలను త్వరగా అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొయ్యాడ శంకర్, విజయ్, బసవ సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాలక్ష్మి పండుగ



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో మహాలక్ష్మి అమ్మవారి పండుగలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఊరేగింపు చేపట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు కిరణ్‌రావు, సతీశ్‌రావు, గంగారాం, శ్రీధర్‌రావు, నరేశ్, పోశెట్టి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వసతి గృహ ఎన్నికలు నిర్వహించాలి

నిజామాబాద్‌నాగారం: పద్మశాలి విద్యార్థి వసతి గృహం ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఎన్నికల పోరాట కమిటీ ప్రతినిధులు భీమర్తి రవి, బొట్టు వెంకటేశ్, కొండి రమేశ్, సిలివేరి గణేశ్, కోట నాగేశ్ వసతి గృహ అధ్యక్షుడు రచ్చ మురళికి గురువారం వినతిపత్రం అందజేశారు. గత ఎన్నిమిదేళ్లుగా ఎన్నికలు నిర్వహించడం లేదని ఎన్నికలు చేపట్టాలని కోరారు. నాయకులు గొంట్యాల రమేశ్, పెంటి బాలరాజ్, కారంపురి వెంకటి, సురకుట్ల విజయ్, అంకం రాజేందర్, కోడూరు నాగరాజు, ఎర్రగుంట లక్ష్మణ్, సిరిగాధ మనోహర్, తలకొక్కుల సతీశ్, బోగ మురళి, బొడ్డు గంగాప్రసాద్, గాలిపెల్లి రవీందర్ పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు



సిరికొండ: మండలంలోని యూరియా కొరత లేదని, యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి నర్సయ్య తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ వద్ద గురువారం యూరియా పంపిణీని ఏవో పర్యవేక్షించారు. ఇప్పటి వరకు మండలానికి 1200 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో మూడు సొసైటీల ద్వారా, ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియాను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

నేటి చిత్రం

రోడ్డుపైనే మురుగు



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కవిత కాంప్లెక్స్ ముందు భాగంలో డ్రెయినేజీ ఉప్పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది. పాదచారులకు ఇబ్బందిగా మారుతోంది. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– రమేశ్, దుకాణదారుడు, కవిత కాంప్లెక్స్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 నిజామాబాద్ రూరల్ - 97053 46541

ప్రతి ఇంటా ఆరు మొక్కలు నాటించాలి


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి యోహాన్

డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు వన మహోత్సవంలో భాగంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు అందించి వాటిని నాటి సంరక్షించేలా జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలని డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి పి యోహాన్ ఆదేశించారు. గురువారం డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బుక్య లింగం నాయక్ ఆధ్వర్యంలో జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఇళ్లు లేని అర్హులైన పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకునేలా చొరవ చూపాలన్నారు. వానాకాలం సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో మంజుల, ఈసీ సుధాకర్ రెడ్డి, జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ టూ వీలర్ మెకానిక్స్ డే


నూతనంగా రూపొందించిన జెండాను ఆవిష్కరిస్తున్న మెకానిక్‌లు

డిచ్‌పల్లి: ప్రపంచ మెకానిక్స్ డే లో భాగంగా గురువారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ప్రపంచ టూ వీలర్ మెకానిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన మెకానిక్ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేపట్టారు. మెకానిక్ ప్రతినిధులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర టూ వీలర్ మెకానిక్స్ అండ్ వర్కర్స్ సొసైటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో టూ వీలర్ మెకానిక్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. శనివారం మండల టూ వీలర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు. కార్యక్రమంలో మెకానిక్ ప్రతినిధులు భాస్కర్, కుందెన్ శ్రీనివాస్, ఈశ్వర్, గోవర్ధన్, దాస్, అజీజ్, కల్యాణ్, సుమన్, విఠల్, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకుందాం


మాట్లాడుతున్న బాబురామ్‌నాయక్

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో బంజారులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ, హక్కులు సాధించుకుందామని ఆలిండియా బంజారా సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రునాయక్, జిల్లా అధ్యక్షుడు బాబురామ్‌నాయక్ అన్నారు. గురువారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గిరిజన సమస్యలపై త్వరలో ఒక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. సమావేశంలో కొర్ర గంగాధర్ నాయక్, సురేశ్‌నాయక్, రాథోడ్ విఠల్, శంకర్‌నాయక్, వినోద్‌నాయక్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో) 1,11,500
22 క్యారెట్స్	90,835	- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సడ్	160
	(కిలోకు)	లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	100	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	80	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	50	80
పుదీనా	60	90	గోరుచిక్కుడు	30	60
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 తమ్ముడు -1.40, 7.20, 10.20
- 3 బీహెచ్‌కే -4.35
- స్క్రీన్-2 జురాసిక్ వరల్డ్(తెలుగు-3డీ)- 11.00, 4.40, 10.30
- కుబేరా -1.30, 7.20 -మార్గన్ -5.25, 10.50
- స్క్రీన్-3 3 బీహెచ్‌కే -11.00, 7.20
- కన్నప్ప -1.40, 10.30 -సోలో బాయ్ -4.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 మెట్రో ఇన్ డైనో(హిందీ)-10.10
- సోలోబాయ్1.45తమ్ముడు -4.25, 7.35,
- స్క్రీన్-2 బోట్రైమ్ -10.05
- జురాసిక్ వరల్డ్ -7.50, 10.40
- స్క్రీన్-3 జురాసిక్ వరల్డ్(తెలుగు)-10.10, 1.00
- కన్నప్ప(తెలుగు)-3.50,10.45
- ఎఫ్-1 ది మూవీ(ఇంగ్లీష్)-7.30
- స్క్రీన్ -4 ఎఫ్-1 ది మూవీ(ఇంగ్లీష్)-10.20
- 3 బీహెచ్‌కే(తెలుగు)-1.35, 7.55
- తేరీజమీన్‌ఫర్(హిందీ)-4.30
- మెట్రో ఇన్ డైనో(హిందీ)-10.50

- విజయ్ కుబేర దేవి కన్నప్ప
- నటరాజ్ జురాసిక్ వరల్డ్(హిందీ)
- లలితామహల్ తమ్ముడు